Registered No. HSE/49.

[Price : Rs.1.00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 43] AMARAVATI, TUESDAY, 10th DECEMBER, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 10th December, 2019.

## L. A. BILL No. 43 of 2019.

### A BILL TO AMEND THE ANDHRA PRADESH SCHOOL EDUCATION REGULATORY AND MONITORING COMMISSION ACT, 2019

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth (70th) year of the Republic of India as follows, -

1. (1) This Act may be called the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Act, 2019. *Short title and commencement.*

(2) It shall be deemed to have come into force with effect on and from the 1st November, 2019.

2. In the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Act, 2019 (hereinafter referred to as the Principal Act), in Section 1, in sub-section (4), after the words "Secondary Education" the words "Intermediate Education" shall be inserted. *Amendment of Section 1.* *Act No. 21 of 2019*

3. In the principal Act, in Section 2,- *Amendment of Section 2.*

(1) In clause (1) after the words "a school," the words "Junior College, shall be inserted.

(2) in clause (3), after the words "Board of Secondary Education AP," the words "Board of Intermediate Education, Andhra Pradesh," shall be inserted.

(3) for clause (5), the following clause shall be substituted, namely,

"(5) "Educational Institution" means any institution imparting education in Pre Primary, Primary, Upper Primary, Secondary Level, Intermediate and Teacher Education including Tutorial Institutions as defined in clause 47 of section 2 of the Andhra Pradesh Education Act, 1982 (Act 1 of 1982);".

(4) in clause (10), after the words "a School," the words "Junior College." shall be inserted.

(5) in clause (13), after the words and expressions, "class I to X" the words and expressions "Intermediate (XI & XII)" shall be inserted.

(6) in clause (14), after the words and expressions, "class I to X," the words and expressions "Intermediate (XI & XII)," shall be inserted.

(7) in clause (15), for the words "etc.," the words "Junior Lecturer, Principal of Junior Colleges" shall be substituted.

Amendment of Section 4

4. In the Principal Act, in Section 4, in sub-section (1) for clause (f),the following clause shall be substituted namely, -

"(f) one senior officer from Intermediate Education in the cadre of Commissioner/ Additional Director and Secretary as ex- officio member."

Repeal of Ordinance No.7 of 2019.

5. The Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Ordinance, 2019 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

The corporate educational Institutions in the State are running with profiteering and commercialization of education by collecting huge amounts of fee than prescribed in the name of EAMCET, IIT, NEET etc., coaching. The Government Junior Colleges are badly affected with this corporate culture. All the private schools must provide 25 percent of seats at free of cost for the poor students, according to the Right to Education Act.

This situation naturally calls to provide a remedy by setting up of a Commission that will "maintain standards of Intermediate Education, regulation of fee, competences of teachers, information disclosure, effective inspection, monitoring of Junior Colleges, implementation of the provisions of Right to Education Act, 2009, punitive measures on defaulting junior colleges and to regulate all the matters pertaining to Intermediate Education".

The State Legislature enacted an Act namely the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Act, 2019 (Act No.21 of 2019) to maintain standards of education, regulation of fee, competence of teachers, effective inspection/monitoring of schools, implementation of the provisions of the Right to Education Act 2009, punitive measures on defaulting schools etc.

In the State 3339 Junior Colleges, covering 13 districts, are offering Intermediate Course at + 2 level in which 471 Government, 730 other Government Sector, 124 Aided and 2014 Private Junior Colleges. The number of students pursuing Intermediate in various groups are 10,64,127. The teaching staff (Jr. Lecturers) working in the said colleges are 37,941.

Therefore, Government have proposed to extend the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Act, 2019 to the Intermediate Education to provide better education and regulation of fee etc.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Act, 2019, suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Ordinance, 2019. (Ordinance No.7 of 2019) was promulgated by the Governor on the 30th October, 2019.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2019 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్ 10వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 43వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019ను సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ (70) సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:–

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2019 నవంబరు, 1వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019 యొక్క 1వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4)లో గల "సెకండరీ విద్య" అను పదముల తరువాత "ఇంటర్మీడియట్ విద్య" అను పదములను చొప్పించవలెను. 1వ పరిచ్ఛేదమునకు సవరణ. 2019లోని 21వ చట్టము.

3. ప్రధాన చట్టపు 2వ పరిచ్ఛేదములోని,– 2వ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) ఖండము (1)లో "పాఠశాల," అను పదముల తరువాత "జూనియర్ కళాశాల," అను పదములను చొప్పించవలెను.

(2) ఖండము (3)లో "ఆంధ్రప్రదేశ్ సెకండరీ విద్యా బోర్డు," అను పదముల తరువాత "ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా బోర్డు," అను పదములను చొప్పించవలెను.

(3) ఖండము (5)కు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,–

> "(5) "విద్యా సంస్థ" అనగా ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982 (1982లోని 1వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (47)లో నిర్వచింపబడినట్లుగా ట్యుటోరియలు సంస్థలతో సహా పూర్వ ప్రాథమిక, ప్రాథమిక, ఎగువ ప్రాథమిక, సెకెండరీ స్థాయి, ఇంటర్మీడియట్ మరియు ఉపాధ్యాయ విద్యలో, విద్యను బోధించే ఏదేని సంస్థ అని అర్థము;".

(4) ఖండము (10)లో "పాఠశాల" అను పదముల తరువాత "జూనియర్ కళాశాల" అను పదములను చొప్పించవలెను.

(5) ఖండము (13)లో "I నుండి Xవ తరగతి" అను పదములు మరియు పదబంధముల తరువాత "ఇంటర్మీడియట్ (XI & XII)" అను పదములు మరియు పదబంధములను చొప్పించవలెను.

(6) ఖండము (14)లో "I నుండి Xవ తరగతి," అను పదములు మరియు పదబంధముల తరువాత "ఇంటర్మీడియట్ (XI & XII)," అను పదములు మరియు పదబంధములను చొప్పించవలెను.

(7) ఖండము (15)లో "మొదలైనవారు," అను పదములకు బదులుగా "జూనియర్ లెక్చరర్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్" అను పదములను ఉంచవలెను.

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో, ఖండము (ఎఫ్)కు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను. అదేదనగా,-

"(ఎఫ్) కమీషనరు/అదనపు డైరెక్టరు క్యాడరులో ఇంటర్మీడియట్ విద్య నుండి ఒక సీనియర్ అధికారి మరియు పదవిరీత్యా సభ్య కార్యదర్శిగా."

2019లోని 7వ అధ్యాదేశము రద్దు.

5. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (సవరణ) అధ్యాదేశము, 2019ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

## ఉద్దేశాలు-కారణాలు

రాష్ట్రంలో కార్పొరేటు విద్యా సంస్థలు విద్యను లాభదాయకంగాను మరియు వాణిజ్యపరంగాను పెంపొందిస్తూ ఎమ్‌సెట్, ఐఐటి, నీట్ మొదలైన కోచింగు పేరుతో, విహితపరచబడిన ఫీజు కంటే అధిక మొత్తాలలో వసూలుచేస్తూ సదరు సంస్థలను నిర్వహిస్తున్నాయి. ఈ కార్పొరేటు సంస్కృతి వలన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు విపరీతంగా నష్టపోతున్నాయి. విద్యా హక్కు చట్టమును అనుసరించి ప్రైవేటు పాఠశాలలన్నీ పేద విద్యార్థులకు ఉచితంగా 25 శాతం మేరకు సీట్లను కేటాయిస్తున్నాయి.

అందుచేత సమస్యను పరిష్కరించేందుకు ఒక కమీషన్‌ను ఏర్పాటు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. సదరు కమీషన్, "ఇంటర్మీడియట్ విద్యా ప్రమాణాల నిర్వహణ, ఫీజు క్రమబద్ధీకరణ, ఉపాధ్యాయుల అర్హతలు, రహస్య సమాచారమును వెల్లడించుట, సమర్థవంతమైన తనిఖీ, జూనియరు కళాశాలల పర్యవేక్షణ, విద్యా హక్కు చట్టము, 2009 యొక్క నిబంధనల అమలుకు, తప్పిదాలకు పాల్పడే జూనియరు కళాశాలల విషయంలో శిక్షాత్మక చర్యలు తీసుకొనుట వంటి కృత్యములను" నిర్వర్తిస్తుంది.

రాష్ట్ర శాసనమండలి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషన్ చట్టము, 2019 (2019లోని 21వ చట్టము) పేరుతో ఒక శాసనము చేసింది. అది విద్యా ప్రమాణాల నిర్వహణ, ఫీజు క్రమబద్ధీకరణ, ఉపాధ్యాయుల అర్హత, పాఠశాలల తనిఖీ/ పర్యవేక్షణను సమర్థవంతంగా నిర్వహించుట, విద్యా హక్కు చట్టము, 2009 యొక్క నిబంధనల అమలు మరియు తప్పిదాలకు పాల్పడే పాఠశాలలు మొదలైన వాటి విషయంలో శిక్షాత్మక చర్యలు తీసుకొనుటకు ఉపకరించగలదు.

రాష్ట్రంలోని 13 జిల్లాలలో మొత్తం 3,339 జూనియరు కళాశాలలు పనిచేస్తున్నాయి. వీటిలో ఇంటర్మీడియట్ కోర్సు +2 స్థాయిలో 471 ప్రభుత్వ జూనియరు కళాశాలలు, ఇతర ప్రభుత్వ రంగంలో 730, ఎయిడెడ్ 124 మరియు ప్రైవేటు జూనియరు కళాశాలలు 2,014 ఉన్నాయి. సదరు కళాశాలలలోని వివిధ గ్రూపులలో 10,64,127 మంది విద్యార్థులు మరియు 37,941 మంది బోధనా సిబ్బంది (జూనియరు లెక్చరర్లు) ఉన్నారు.

అందుచేత, మరింత మెరుగైన విద్యను పెంపొందించడానికి మరియు ఫీజు క్రమబద్ధీకరణ మొదలైన వాటి నిమిత్తము ఇంటర్మీడియట్ స్థాయి వరకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషన్ చట్టము, 2019ను విస్తరింపజేయడానికి ప్రభుత్వము ప్రతిపాదించింది.

తదనుసారంగా, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషన్ చట్టము, 2019ని తగురీతిగా సవరించడానికి నిర్ణయించింది.

రాష్ట్ర శాసనమండలి ప్రొరోగ్ చేయబడి అపుడు సమావేశములో లేనందుననూ, పై నిర్ణయమును వెంటనే అమలుచేయుటకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషన్(సవరణ) అధ్యాదేశము, 2019 (2019లోని 7వ అధ్యాదేశము)ను గవర్నరు, 2019 అక్టోబరు, 30వ తేదీన జారీచేయడం జరిగింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టబడినది.

డా. ఆదిమూలపు సురేష్,

విద్యాశాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. ఆదిమూలపు సురేష్,
విద్యాశాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.